విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 22, అక్టోబర్ 2023

8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

కడప ఉక్కు ఫ్యాక్టరీ, విశాఖ ఉక్కు పరిరక్షణే ధ్యేయం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: కడప ఉక్కు ఫ్యాక్టరీ, విశాఖ ఉక్కు పరిరక్షణకు 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుల్లాయ స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ,పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఎఐఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అలం, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గుత్తా ధనుంజయ, బీసీఎస్సీఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, జనసేన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిద్దు,ఓసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతుందని అన్నారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని, విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నింటిపై నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలోని బీజేపీ నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య నగర అధ్యక్షులు ఉమామహేష్ వంశీ, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ నాయకులు ధనుంజయ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్దు ఏఐఎస్ఏ నాయకులు పవన్ హేమంత్ ముబారక్ పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి సీఎం జగన్ పెద్దపీట

: ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి

విశాలాంధ్ర- అనంతపురం: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని 1వ డివిజన్‌లో వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడతూ విద్య, వైద్యం అనేవి పేదలకు చేరువ అయినప్పుడే వారి జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అనంతపురం నియోజకవర్గంలో 9 అర్బన్ హెల్త్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చా మని అన్నారు. ప్రతి కేంద్రంలో ఎంబీబీఎస్ వైద్యులను, నిపుణులైన వైద్య సిబ్బందిని నియమించామని, 62 రకాల వైద్య పరీక్షలను అర్బన్ హెల్త్ సెంటర్లలోనే చేస్తున్నా మన్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొస్తే చంద్రబాబు హయాంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. గడిచిన 20 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కొనసాగుతోందని..ప్రతి సచివాలయం పరిధిలో వాలంటీర్లు, సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సర్వే చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య చికిత్సలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, డీఎంహెచ్ఓ దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, ఈఈ నాగమోహన్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు లాలూ, ఇసాక్, శ్రీనివాసులు, సైఫుల్లాబేగ్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్టు

కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు

విశాలాంధ్ర- ఆత్మకూరు: మాజీ సీఎం చంద్రబాబును కేవలం రాజకీయ కక్షతోనే సీఎం జగన్ అరెస్టు చేయించి జైలుకు పంపించారని టిడిపి కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు ఆరోపించారు. ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి గ్రామంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఏ తప్పు చేయని చంద్రబాబుపై కక్ష సాధింపు కోసం ఎలాంటి సరైన ఆధారం చూపకుండా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇచ్చిన హామీ లను ప్రజలకు వివరించి రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే చంద్రబాబుకు ప్రతి ఒక్కరు తోడుగా ఉండాలన్నారు. వచ్చే ఎన్నికలలో టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ నాయకులు వల్లెపు నాగేంద్ర, తెలుగు యువత అంకె ఆనంద్, మాజీ కన్వీనర్ చౌదరి ఉమాపతి, నాయకులు మదిగుబ్బ లక్ష్మీనారాయణ, హనుమప్ప, హరి, కిష్టప్ప, రాము, దాము, వార్డ్ మెంబర్ సీతప్ప, పూల ఓబుళపతి పాల్గొన్నారు.

రాయలచెరువులో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆర్డిటి వారి సహకారంతో లయన్స్ లియో క్లబ్ ఆధ్వర్యంలో భీమేష్ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి యాడికి ఏఎస్ఐ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట పోలీస్ అమరవీరుల స్థూపానికి జ్యోతి ప్రజ్వలన చేసి అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఏఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం గుర్తించుకొని ప్రతి సంవత్సరము రాయల చెరువు గ్రామంలో లయన్స్ మరియు లియో క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, వీరు మమ్మల్ని గుర్తించి మేం చేస్తున్న సేవలను కొనియాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో లయన్స్ లియో క్లబ్ లకు సంబంధించి ఏ సహాయ సహకారాలు అయినా మా ద్వారా అందించడానికి మేము సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. అనంతరం లయన్ రవి కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి కుటుంబాలను వదిలి సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు ఆర్డిటి సంస్థ వారు అద్భుతమైన సేవలను అందించారని తెలిపారు, ఈ రక్తదాన శిబిరంలో 62 మంది రక్తదానం చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ సత్యనారాయణ, రవి ప్రసాద్, వేలూరి రంగయ్య, భీమ లింగప్ప,, ఆర్డీటీ సిబ్బంది మరియు అమిలినేని సత్య, శ్రీనివాసులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం త్వరగా కుదుటపడాలి

: టీడీపీ తెలుగు మహిళలు

విశాలాంధ్ర-అనంతపురం: మాజీ సీఎం చంద్రబాబు ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని టీడీపీ తెలుగు మహిళలు మొక్కుకున్నారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు శనివారం హౌసింగ్ బోర్డులోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి స్వప్న మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి మచ్చ లేకుండా త్వరలోనే బయటకు వస్తారని, రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఆధారాలు లేక పోయినా వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ఇప్పటికే 43 రోజులు జైల్లో ఉంచారన్నారు. అధికారం శాశ్వతం కాదని సీఎం జగన్ గుర్తుపెట్టుకోవాలని., ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారుతుంటాయన్నారు. అయితే వారి పదవీకాలంలో వారు చేసిన మంచి పనులు ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. ఈ వైసిపి ప్రభుత్వంలో ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ప్రతిపక్షా లను అణచడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల్లో వడ్డీతో సహా చెల్లించుకుంటా మని హెచ్చరించారు. న్యాయమే గెలుస్తుందని త్వరలోనే చంద్రబాబు బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి తేజస్విని, రాష్ట్ర కార్యదర్శి హసీనా, దలవాయి రమాదేవి, జానకి, కృష్ణవేణి, వెంకటలక్ష్మి ,వరలక్ష్మి, రాములమ్మ, దేవి, పద్మావతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఆదుకునే ఆధునిక దేవుడు వైద్యుడు

- జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ

విశాలాంధ్ర - రాప్తాడు: మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు చికిత్స చేసి ప్రాణాలు కాపాడే ఆధునిక దేవుడు వైద్యుడని జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరమ్మ కొనియాడారు. ఎం.బండమీదపల్లిలో శనివారం ఎంపీడీఓ సాల్మన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ వారు ఎంచుకున్న వృత్తిలో విధులు నిర్వర్తించేందుకు నిర్దిష్ట సమయం ఉంటుందని, వైద్యులకు అలాంటి అవకాశం ఉండదన్నారు. అవసరాన్ని బట్టి 24 గంటలూ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అనంతరం ప్రజలకు వైద్య సేవలు అందించడానికి వచ్చిన డాక్టర్లను, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసీపీ యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, డాక్టర్ శివకృష్ణ, సర్పంచ్ ఉమాపక్కీరప్ప, ఎంపీటీసీ రుక్మిణమ్మ, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మీ, నాయకులు సూర్యనారాయణ, మారక సుబ్బారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, డీలర్ నాగరాజు, నరసింహారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సల్లప్ప వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలి

▸ జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మన పురుషోత్తం రెడ్డి ..

విశాలాంధ్ర-శింగనమల: నేటి వర్షా బహుపదిస్తుల కారణంగా రైతులు పెట్టిన పంటలు పూర్తిగా నష్టపోయారని రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మన శ్రీరాంరెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా దాదాపుగా 3.86లక్షల హెక్టార్లలో 2023 ఖరీఫ్‌లో వేరుశనగ, పత్తి, ఆముదం, కంది ,జొన్న, సద్ద, కొర్ర తదితర వాణిజ్య ఆహార పంటలు జూన్ నెలాఖరు నుండి సాగు చేశారు.. కానీ సకాలంలో వర్షాలు లేక పంటలన్నీ పిందె పూత ఊడల దశ లోనే పంటలన్నీ ఏండిపోవడం జరిగినది. అప్పటి నుండి ఇప్పటివరకు వర్షాలు రాక రైతులు పెట్టిన పంటలన్నీ పూర్తిగా నష్ట పోయారు. ఇప్పటికే పంటలవారిగా ఎకరాకు 30 వేల నుండి 40 వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి అప్పుల ఊబిలో కూరుకుపోయారని, అయినా ప్రభుత్వం నుంచి రైతులకు ఎటువంటి సహాయ, సహకారాలు అందించడం లేదని, జిల్లా వ్యాప్తంగా 63 మండలాల్లో పూర్తిస్థాయిలో కరువుచాయలు నెలకొన్నాయని, తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి నివేదికలు తయారు చేసి జిల్లా యంత్రాంగానికి పంపాలని కోరారు. తక్షణమే నష్టపరిహారం అందించాలని, లేకుంటే పెద్దఎత్తున జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

సాగు చేసిన పంటలకు నీరివ్వాలని సంతకాల సేకరణ..

విశాలాంధ్ర-కూడేరు: మండలంలోని హంద్రీనీవా హెచ్ఎల్‌సి కాలువల కింద సాగు చేసుకున్న పంటలు పూర్తి అయ్యేవరకు నీళ్లు వదలాలని శనివారం కూడేరులోని పలు ప్రాంతాల్లో సిపిఎం నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. పంటలు కోత దశకు వచ్చాయని వాటిని, కాపాడుకొనుటకు మరికొంత కాలం నీరు వదలాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, మండల నాయకులు కరీము వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి..

విశాలాంధ్ర-శెట్టూరు: గొర్రెల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్యాపిలి పశుసంవర్ధ శాఖ పెంపకందారులు శిక్షణ కేంద్రం ఏడీ రామసుబ్బారెడ్డి సూచించారు. శనివారం స్థానిక వెలుగు ఆఫీస్‌లో గొర్రెల కాపరులకు, గొర్రెలు పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ సన్నజీవాల పెంపకంలో మేలైన యాజమాన్య పద్ధతిని పాటించాలని సూచించారు. సంరక్షణ అంటూ వ్యాధుల నివారణ తదితర అంశాలపై వివరించారు. అనంతరం కాపరులకు గొర్రెలకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీ నాగలింగేశ్వర్ రెడ్డి, డాక్టర్లు ప్రసాద్, రమేష్, సాయి సామంత్, ఎర్రిస్వామి, సాయి, రమేష్ గొర్రెల కాపలా పెంపక దారులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అవతారంలో చౌడేశ్వరీ దేవి..

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించారు. ఆలయ ధర్మ కర్త పోట్లా పురుషోత్తం రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో చౌడేశ్వరిదేవిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.

టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ కుమారుడు మృతికి టిడిపి నాయకుల ఘన నివాళులు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ మూడవ కుమారుడు ఈశ్వర్ అనారోగ్యంతో మృతి చెందారు, టిడిపి మండల నాయకులు పెద్దఎత్తున గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి అల్లుడు శశిభూషణ్ పటేల్, పార్లమెంట్ కార్యదర్శి కొత్తపల్లి దేవా నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, టిడిపి పార్లమెంట్ మైనార్టీ సహాయ కార్యదర్శి అజ్మతులా పాల్గొన్నారు.

శాకాంబరిగా అమ్మవారు

విశాలాంధ్ర-బత్తలపల్లి: దసరా నవరాత్రుల ఏడో రోజున దుర్గామాత అమ్మవారు శాఖాంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితుడు మంజునాథశర్మ అభిషేకాలు నిర్వహించారు. బళ్లారి దుర్గమ్మ ఆలయంలో, శ్రీ లలిత త్రిపుర సుందరి అమ్మవార్లు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో జొన్నగడ్డల రంగానాయుడు, చిట్టి, వినయ్, రమణారెడ్డి, ప్రమోదు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-బుక్కపట్నం: పారిశుద్ధ్య కార్మికులను అన్నివిధాలుగా ఆదుకుంటామని మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మిరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో దసరా కానుకగా పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, సామగ్రి అందజేశారు.

తక్షణ సాయం అందజేత..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కొలగనహళ్లి గ్రామంలో హెచ్ ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసింది. అందులో భాగంగా శనివారం గ్రామ సర్పంచ్ శృతి అనంతరాజు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వైయస్సార్ బీమా పథకం ద్వారా వైయస్సార్ బీమా తక్షణ సహాయం రూ.10వేల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. మిగిలిన మొత్తం త్వరలో బ్యాంకు ఖాతాలోకి జమవుతుందన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు రాజప్పగౌడ్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాము, వాలంటీర్ పాల్గొన్నారు.

విజయవంతంగా చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు కార్యదర్శుల ఆదేశాల మేరకు దసరా సెలవులు ముగింపు వేడుకల సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం శాఖ గ్రంథాలయాధికారి జి.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పిల్లలకు చదివించడం, కథలు చెప్పించడం, తదుపరి వ్యాసరచన, పోటీలలో గెలుపొందిన వారికి గ్రామ పెద్దలచేత బహుమతులు ఇప్పించారు. ఇందులో విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు బాబు తోనే సాధ్యం

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్ర భవిష్యత్తు బాబుతోనే సాధ్యమవుతుందని అనంతపురం అర్బన్ టిడిపి శ్రేణులు అన్నారు. మాజీ సీఎం చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శనివారం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి గారి ఆదేశాల మేరకు అంబేద్కర్ నగర్లో ఇంటింటికి బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి చంద్రబాబు అక్రమ అరెస్టు తీరును ప్రజలకు వివరించారు. సీఎం జగన్ కు మంచి బుద్ధిని ప్రసాదించు తల్లి అంటూ దసరా ఉత్సవాల్లో భాగంగా వెలసిన అమ్మవారి విగ్రహం ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మహేష్, యూనిట్ ఇంచార్జ్ చెరుకు తోట పవన్, బూత్ ఇంచార్జులు సాకే వెంకటేష్, జిల్లా అధికారప్రతినిధి సరిపూటి రమణ, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ దాసరి శ్రీధర్, చిరోళ్ళ రామాంజి, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, సున్నం శ్రీనివాసులు, భొమ్మినేని శివ, రుషివర్ధన్, వినోద్ మంజు, సరిపూటి శ్రీకాంత్, రామాంజనే యులు, నాగన్న,తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న లక్ష్యం..

విశాలాంధ్ర-శింగనమల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి భారీ స్పందన వచ్చినట్లు ఎంపీడీవో నిర్మల కుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎన్నికల అధికారిని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి శనివారం హాజరై ఆమె మాట్లాడారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న లక్ష్యమని, ప్రజల వద్దకే వైద్య సేవలు అందించడం శుభ పరిణామమని, ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మురళీకృష్ణ, ఎంఈఓ 2 శివప్రసాద్, మండల పరిషత్ పరిపాలన అధికారి శ్రీనివాసులు, డాక్టర్ ఫిర్దోస్, టిప్పు హుస్సేన్, తాజ్మహల్ హుస్సేన్, కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, రామాంజనేయులు, సచివాలయం ఏఎన్ఎం ఆశాబి హెల్త్ ప్రొవైడర్ అనూష, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 22, అక్టోబర్ 2023

ప్రతిపక్షాలపై దాడి చేయడం నీచం

- పుంగనూరు ఏమైనా మీ అబ్బ సొత్తా..?
- జనసేన కార్యకర్తలపై దాడి చేయడం ఏమిటి.?
- ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల ఖండన

విశాలాంధ్ర-బత్తలపల్లి: ధర్మవరం పట్టణంలో జనసేన కార్యకర్త రాజారెడ్డిపై వైకాపా నాయకులు కట్టలతో దాడి చేయడం మంచి పద్ధతి కాదని ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ ఖండించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చేస్తే అభిమానంతో శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు అభిమానులు సైకిల్ యాత్ర చేస్తున్నారన్నారు. అయితే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అనుచరులు ఓర్వలేక వివక్షణ కోల్పోయి ఒంటిమీద ఉన్న చొక్కాలను చింపేసి బూతులు తిట్టడం మంచి పద్ధతి కాదన్నారు. పుంగనూరు ఏమన్నా మీ అబ్బ సొత్తా..? రాష్ట్రంలో వేరే పార్టీలకు అభిమానులు ఉండకూడదా.? నీతి మాలిన పనులు.. దౌర్జన్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. మీ దాడులకు భయపడి ఇంట్లో కూర్చోమని, అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

రాజారెడ్డిపై దాడి హేయం..

విశాలాంధ్ర-గోరంట్ల: ధర్మవరం నియోజకవర్గంలో జనసేన నాయుడు చిలకం మధుసూదన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తన అనుచరులతో రాజారెడ్డిపై దాడులు చేయించడం దారుణమని జనసేన కార్యదర్శి సురేష్. సంయుక్త కార్యదర్శి వెంకటేష్. కార్యక్రమాల కమిటీ సభ్యులు పొగతోట వెంకటేష్ అన్నారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు, గతంలో కూడా ఇలాగే కేతిరెడ్డి ప్రెస్‌క్లబ్‌లోనే దాడి చేయించారన్నారు. ఇంకో ఆరు నెలల్లో అధికార పార్టీని ప్రజలు ఇంటికి పంపిస్తారన్నారు, టీడీపీ జనసేన పొత్తులో భాగంగా మధుసూదన్ రెడ్డి 2024 ఎన్నికల్లో కచ్చితంగా గెలిచితీరుతారని తెలిపారు. జనసేన మండల అధ్యక్షుడు సంతోష్. నాయకులు. నరేష్, శ్రీనివాసులు, శ్రీరాములు గౌతమ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరవలేనివి

ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు వ్యవస్థ కీలకమైనది.. కలెక్టర్

ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల విధులు.. ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి : దేశం సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరువలేనివని కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ కలెక్టర్, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. కలెక్టర్ పి అరుణ్ బాబు మాట్లాడుతూ చైనా వారితో పోరాడి అమరులైన పోలీసులు ఆనాటి నుండి ఈనాటి వరకు పోలీస్ వ్యవస్థలో ప్రాణాలను లెక్కచేయకుండా దేశ రక్షణలో ప్రాణాలు అర్పిస్తున్న వారి త్యాగాలను అందరం గుర్తుపెట్టుకోవా లన్నారు. 1959 సంవత్సరం అక్టోబర్ 21న లడక్ ప్రాంతం లో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది మరణించారని, అప్పటి నుండీ ప్రతీ ఏటా సంస్మ రణ దినం జరుపుకుంటున్నామని చెప్పారు. విధి నిర్వ హణలో పోలీసులు ఎన్నో త్యాగాలు చేసి సేవలు అంది స్తున్నారని, ప్రాణాలొదిన ప్రతీ అమర పోలీసులకు నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు.. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ సమాజాన్ని కాపాడుతున్న వ్యవస్థ అంటే ఒక పోలీస్ అనే గుర్తొస్తుందన్నారు.

ఎస్పీ సేవలు అభినందనీయం.. జిల్లాలో శాంతి భద్రతలకు సమస్యలు తలెత్తకుండా ఎస్పీ తీసుకుంటున్న భద్రత చర్యలు అభినందనీయమని కలెక్టర్ అరుణ్ బాబు ప్రశంసించారు. పోలీస్ వ్యవస్థలో వారి కుటుంబాల కోసం నిత్యం పరితపిస్తూ వారికి అండగా నిలుస్తున్న ఎస్పీ సేవలు పోలీస్ శాఖ ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందేల పని చేయాలనీ తెలిపారు. ఎస్పీ ఎస్వీ మాధవ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు వ్యవస్థ ఎంతో కీలకమైనదని, సమాజం కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసు కుటుంబాలకు పోలీసుశాఖతో పాటు ప్రజలు కూడా అండగా నిలవాలన్నారు. పోలీసుల సేవలు, త్యాగాలు గుర్తించే ముఖ్యమంత్రి, డిజీపీ రాష్ట్రంలో ప్రతీ ఏటా 10 రోజుల పాటు ఈ వారోత్స వాలు నిర్వహించేలా సంకల్పించడం మరవలేమన్నారు. అక్టోబర్ 21 పోలీస్ అమరుల సంస్మరణ దినంను 64 ఏళ్లగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. అమర పోలీసులను పేరు పేరునా స్మరించుకోవడంతో పాటు వారి సేవలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రక్తదానం, మెడికల్ క్యాంపులు, ఓపెన్ హౌస్, పోలీసుల త్యాగాలు తెలియజేసే సాంస్కృ తిక కార్యక్రమాలు, చిత్రాల ప్రదర్శనలు, తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని... ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆర్మీ, పారా మిలిటరీ, పోలీసు వ్యవస్థలు దేశరక్షణతో పాటు సమాజంలో ప్రశాంతత నెలకొల్పడానికి కృషి చేయాలన్నారు. కలెక్టర్, ఎస్పీ అధికా రులు, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటిం చారు. అమర పోలీసులకు పేరు పేరునా నివాళులు దేశ రక్షణ, భద్రత కోసం విధి నిర్వహణలో అశువులుబాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమైన దేశ వ్యాప్తంగా 2022-2023 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడి 188 మంది పోలిసులు వారి ప్రాణాలను బలిదానమిచ్చారు. అందులో మన రాష్ట్రంలో ఒకరు ఉన్నారు. జిల్లా పోలీస్‌శాఖలో పనిచేస్తున్న రణధీర్ కానిస్టేబుల్ చిన్న వయసులోనే విధి నిర్వహణలో శాశ్వతంగా కన్ను కోల్పోయా రని, ఇలాంటి వీరి త్యాగాలను మరవరాదన్నారు.

పోలీసు అమర వీరుల కుటుంబాలకు చెక్కుల అందజేత.. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడకండి.. మీకు అండగా పోలీసుశాఖ ఉంటుందని, కలెక్టర్ ఎస్పీ పోలీస్ అమరవీరుల కుటుంబాలకు భరోసానిచ్చారు. పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా ప్రభుత్వ ప్రయో జనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. పోలీస్ అమరులైన బాబావాలి, చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు, కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్జ్ రాకేష్, అదనపు ఎస్పీ ఎస్.విష్ణు, (ఏ.ఆర్), డీఎస్పీ విజయ్‌కుమార్, డీఎస్పీలు శ్రీలత, శ్రీనివాసులు కంజక్షన్, పిరా, వరప్రసాద్, ఎస్బిసీఐ రవీంద్రారెడ్డి, ఆర్ఐలు, టైటాస్, రాజశేఖర్‌రెడ్డి నారాయణ, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, అమర పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

త్రిపుర సుందరీగా మహేశ్వరి దేవి

విశాలాంధ్ర-పెనుకొండ: చంద్రగిరి గ్రామం నందు వెలసిన శ్రీగిరిశక్తి పీఠం నందు ఉన్న మహేశ్వరి దేవిని శనివారం లలిత త్రిపుర సుందరి దేవిగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. చండీ మహాయాగం, మృత్యుంజయ హెూమం, భజనలు, అన్నదానం చేసినట్లు పీఠం అధ్యక్షులు దేవేంద్రస్వామి తెలిపారు.

వైభవంగా చిన్నకుళ్ళాయి స్వామి ఉరుసు

విశాలాంధ్ర-ఎన్‌పికుంట: వెలిచెలమల గ్రామంలో శనివారం చిన్నకుళ్ళాయి స్వామి ఉరుసును గ్రామస్తులు వైభవంగా ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి పేట బావి నుంచి కీలు గుర్రాలు, గధకర్రలపై వివిధ ప్రదర్శనలతో పీరు ఊరేగింపు నిర్వహించారు. పానకం దుత్తలు, చెక్కభజనలు, గంధం మెరవని విశేషంగా ఆకట్టుకుంది. ఆదివారం ఉదయం 4 గంటలకు స్వామివారి అగ్నిగుండ ప్రవేశం, ఊరేగింపు ఉంటాయని తెలిపారు. అన్న ప్రసాద వితరణ చేశారు.

ఉపాధ్యాయుల దీక్ష భగ్నం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్‌ను కొనసాగించాలని రెండవ రోజైన శనివారం దీక్ష కొనసాగిస్తూ ప్రభుత్వం సిపిఎస్ మీద ఇచ్చిన జీఓ ప్రతులను కాల్చి తమ నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు ఉపాధ్యాయుల దీక్షను భగ్నం చేసి వారిని బలవంతంగా స్టేషన్‌కు తరలించారు. హక్కుల కోసం దీక్ష చేస్తూ ఉంటే పోలీసులు భగ్నం చేయడం బాధాకరమని నాయకులు అన్నారు.

చంద్రబాబు కోసం పూజలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం, శ్రీ ఘనగిరి లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నారా చంద్రబాబునాయుడు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని, ఆరోగ్యంగా ఉండాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, అనసూయమ్మ, కన్నాస్వామి, చంద్రకాంతమ్మ, రత్నమ్మ, నాగమణి, వెంకట లక్ష్మమ్మ, నాగరత్నమ్మ పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కరేగౌడ్

విశాలాంధ్ర-గుడిబండ: బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గుడిబండ మండలానికి చెందిన వీరజ్ఞనపల్లి కరేగౌడ్ నియమితులయ్యారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కారణమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, జిల్లా అధ్యక్షుడు జి.ఎంశేఖర్ స్వామి, నియోజకవర్గ ఇంచార్జిలు హనుమంతప్ప, బాలకృష్ణ యాదవ్‌లకు కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

చలో కదిరికి తరలిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల: కదిరి పట్టణంలో శనివారం నిర్వహించిన చలో కదిరి కాంగ్రెస్ కార్యక్రమా నికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నాయకులు గోరంట్ల మీదుగా తరలివెళ్లారు. వారికి గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ నందు బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా సిడబ్ల్యుసిసి నెంబర్ రఘువీరా రెడ్డి, ఏఐసీసీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కొప్పుల రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేటి శ్రీధర్, పెనుగొండ ఇంచార్జి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి, గోరంట్ల మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, సోమందేపల్లి కన్వీనర్ గంగాధర్, మాజీ కన్వీనర్ గోవిందప్ప, పెనుగొండ పట్టణ కన్వీనర్ నిసార్, మండల కన్వీనర్ నరహరి పాల్గొన్నారు.

ఆ ఇంట్లో ఏం జరిగింది టెలీఫిల్మ్ షూటింగ్

విశాలాంధ్ర-గోరంట్ల: స్థానిక వరసిద్ధి వినాయక దేవస్థానంలో శనివారం ఆ ఇంట్లో ఏం జరిగింది టెలీ ఫిల్మ్ షూటింగ్ నిర్వహించారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'ఆ ఇంట్లో ఏం జరిగింది' అనే టైటిల్‌తో థ్రిల్లింగ్, హార్రర్ కలిపి కథాంశంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి నిర్వహణ నరెద్దుల రాజారెడ్డి. దర్శకత్వం చిట్టా ఖగేంద్ర వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని గోరంట్ల పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరపనున్నట్లు తెలిపారు. సక్సెస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ డిఆర్. అంజన్ రెడ్డి క్లాప్ కొట్టి చిత్రాన్ని ప్రారంభించారు. జనాల్లో మూఢనమ్మకం భయం పోగొట్టే విధంగా రచయిత కథను అల్లుకున్నారని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత..

విశాలాంధ్ర-నల్లచెరువు: నల్లచెరువు మండలానికి చెందిన వైసీపీ కార్యకర్త గుడుసాహెబ్ (76) అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్ హైదరవలి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశామని కన్వీనర్ హైదర్ వలి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, జెసిఎస్ రాజశేఖర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం...

విశాలాంధ్ర -అమడగూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆటస్థలంలో దసరా, దీపావళి పండుగను పురస్కరించుకుని శనివారం ఏపీఎల్ -6 క్రికెట్ టోర్నమెంట్ స్థానిక సర్పంచ్ షబ్బీర్ బాషా ఆధ్వర్యంలో శనివారం క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.

సర్పంచ్ క్రీడాకారుల పరిచయాలు చేసుకొని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ టోర్నీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బీమా సాయం అందజేత

విశాలాంధ్ర-నల్లచెరువు: నల్లచెరువు మండలం తిరుమల దేవర పల్లికి చెందిన చెందిన జె. కిరణ్ (28) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు.మృతుడి భార్య జె చందన కు వైఎస్సార్ భీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ హైదరవలి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కుళ్లాయి రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, జెసిఎస్ రాజశేఖర్, చేతుల మీదుగా అందజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ శివశంకర్ నాయక్, వాలంటీర్ వి.చందన పాల్గొన్నారు.

శిరివరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-లేపాక్షి: శిరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం నిర్వహించారు. పంచాయితీ పరిధిలోని వివిధ గ్రామాల నుండి అనేక మంది ప్రజలు ఈ సురక్షకు విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. ఐసిడియస్ శాఖ సిడిపిఓ రెడ్డిరమణమ్మ ఆధ్వర్యంలో పోషకాహార స్టాలను ఏర్పాటుచేసి రక్తహీనత, లోప పోషణ నివారించుటకు చిరుధాన్యాలు, రాగులు, సజ్జలు. ఆకుకూరలు గురించి కలిగే ప్రయోజనాలను తెలియజేసారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలో భాగంగా పూలు, పండ్లు, గాజులు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, ఎంపీడీఓ నరసింహ నాయుడు, తహిల్దార్ బాబు, జెడ్పిటీసీ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, మండల చైర్మన్. ప్రభాకర్, వైద్యాధికారులు వెంకటచిరంజీవి పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు బాధాకరం

విశాలాంధ్ర-పుట్టపర్తి : చంద్రబాబు అరెస్టు బాధాకరమని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డ్ సాయి నగర్ నందు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు వివరించారు. ఆదినారాయణ మాట్లాడుతూ బాబుతో నేను" బాబుకి తోడుగాలి ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతంఅని పోరాటం చేస్తున్నామన్నారు. నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా లిమాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గారి ఆదేశాల మేరకులి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి చంద్రన్న చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్ల గంగాధర్,మాదినేని మురళి, సాయికుమార్, సయ్యద్, నరసింహులు, కృష్ణ, శ్రీరాములు, గంగాధర్, రమేష్, కరుణాకర్,సుధాకర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు తదితరులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్త రాజారెడ్డిపై దాడి హేయం..

విశాలాంధ్ర-ధర్మవరం: జనసేన పార్టీ కార్యకర్త రాజారెడ్డి పై శుక్రవారం రాత్రి జరిగిన దాడి హేయమైన చర్య అని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మధు, పట్టణ కార్యదర్శి రవి కుమార్ పేర్కొన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల నుంచి ప్రతిపక్షాల పైన దాడులు చేయడం భయాందోళనకు గురి చేయడం పరిపాటి అయ్యిందని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసే దాడులకు తాము భయపడేది లేదని, చట్టపరంగా తాము ఎదుర్కొంటామని సవాల్ విసిరారు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేస్తున్న అక్రమాలు,అరాచకాలను ప్రశ్నిస్తే పోలీసుల ద్వారా ఆక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వై. రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వన్టౌన్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం అమరవీరుల దినోత్సవ వేడుకలు వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వన్ టౌన్ సిఐతో పాటు ఎస్ఐలు గౌస్ పీరా, మహమ్మద్ రఫీ సిబ్బంది స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. అనంతరం వన్‌టౌన్ సీఐ మాట్లాడుతూ అమరవీరుల సేవలు దేశానికి గర్వించదగ్గ విషయమని, త్యాగధనులను మరవకుండా దేశాభివృద్ధికి అందరూ పాటుపడాలని తెలిపారు. దేశవ్యాప్తంగా 180 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, ప్రజల అభివృద్ధి కోసం దేశ ప్రగతి కోసం ప్రతి పోలీసు తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు తెలిపారు. పట్టణంలో మార్కెట్‌వీధి, కేతిరెడ్డి కాలనీ, గాంధీ నగర్‌లో గల ప్రభుత్వ పాఠశాలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్, చైర్మన్ పర్యటించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన పోషక విలువల ఇచ్చే ప్రదర్శనను తిలకించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ 691 మందికి వైద్య చికిత్సలను అందించడంతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశామన్నారు. 27 మందిని రెఫర్ చేశామన్నారు. తదుపరి 179 మందికి కంటి పరీక్షలను నిర్వహించగా 62 మందికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేసినట్లున చెప్పారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లు, కౌన్సిలర్ జిలాన్ భాష, సరితల ఆశాభి, వార్డు ఇంచార్జ్ దాసు నాయక్, సచివాలయాల సిబ్బంది పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర-ధర్మవరం: రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రక్త బంధం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ నిర్వహించారు. సీఐ సుబ్రహ్మణ్యం కూడా రక్తదానం చేయడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రమాదంలో బాధితులకు, తలసేమియా వ్యాధులకు, గర్భిణులకు, క్యాన్సర్ వ్యాధులకు ఇలా అవసరమున్న వారికి రక్తదానాన్ని రక్త బంధం ఆర్గనైజేషన్ ద్వారా స్థానికంగా కాకుండా, జిల్లా వ్యాప్తంగా కూడా రక్తం ఇవ్వడం అనేది గర్వించదగ్గ విషయమని తెలిపారు. కన్నా వెంకటేష్ మాట్లాడుతూ నేటి శిబిరంలో 54 మంది రక్తదాతలు రక్తాన్ని ఇవ్వడం నాకెంతో తృప్తిని ఇచ్చిందని తెలిపారు. వీటిని కర్నూల్లో తలసేమియా వ్యాధుల కొరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్ఐ గౌస్ పీరా,రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు ఉదయ్ కుమార్, బాలు, నాగరాజు పాల్గొన్నారు.

అయోడిన్ వినియోగంతో ఉపయోగాలు

విశాలాంధ్ర-ధర్మవరం: అయోడిన్ వినియోగం వల్ల ప్రజలకు చాలా ఉపయోగాలు ఉన్నాయని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సెల్వియ సాల్మాన్ పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ పద్మలత, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చెన్నారెడ్డి, దర్శనమల మెడికల్ ఆఫీసర్ పుష్పలత ఆధ్వర్యంలో ఎమ్మెల్ హెచ్‌పిఎస్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సెల్వియా సాల్మాన్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి నుండి పట్టణ పురవీధుల ద్వారా ర్యాలీని నిర్వహించారు. అయోడిన్ కలిగిన ఉప్పును మన ఆహారములో తీసుకున్న తర్వాత గర్భస్థ శిశువు పెరుగుదల బాగా ఉంటుందని, పిల్లలు చురుకుగా ఉంటారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు.

వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన జగదంబ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు దేవాలయాలలో శనివారం ఏడో రోజు దసరా శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు అర్ధనారీశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధనాథం వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, కోశాధికారి డివి వెంకటేశులు (చిట్టి) ఉప కార్యదర్శి బండి నాగరాజుతో పాటు డైరెక్టర్లు పాల్గొన్నారు.

సాలే వీధిలో గల అంబాభవాని దేవాలయంలో ఆలయ కమిటీ, స్వకుల సాలె సమాజం ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. తొలుత అమ్మవారికి అర్చకులు విశేష పూజలు, నిర్వహించారు. సాయంత్రం వేంకటేశ్వర స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రసా ద, పూల అలంకరణ దాతలుగా జూజూరు శశి కళ, శ్రీనివాసరావు, షఫారు గిరి బ్రదర్స్ వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు.

యాదవ వీధిలో గల గాయత్రి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం నిర్వహించిన తదుపరి అమ్మవారు మీనాక్షి దేవిగా అలంకరించి అర్చకలు అర్చించారు. కార్యక్రమంలో అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ శాస్త్రి, దేవాలయ అర్చకులు సంపత్‌కుమార్‌శాస్త్రి, విజయ్‌కుమార్‌శాస్త్రి పాల్గొన్నారు.

కొత్తపేటలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు సుదర్శన చార్యులు, సునీల్‌కుమార్ ఆచార్యులు, ఆలయ దేవస్థానం కమిటీ, దాతల ఆధ్వర్యంలో పద్మావతి అమ్మ వారికి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకం నిర్వహించారు. అన్నపూర్ణేశ్వరీ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో దేవస్థానం శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞానబోధ సభా ట్రస్టు సభ్యులు మెటికల కుళ్లాయప్ప, శంకర సంజీవులు, దత్త సాంబ శివ, రంగా శ్రీనివాసులు, గుదీట్టి రామాంజనే యులు, సాగా సురేష్, బేల్లేనాగప్ప పాల్గొన్నారు.

సాలే వీధిలో గల పెద్దమ్మ తల్లి దేవస్థానంలో ఉభయ దాతలు తోట వెంకట పెరుమాళ్, వరలక్ష్మి, కూరాకుల పెద్దన్న, లక్ష్మి, శ్రీనివాసులు మంగమ్మ నడుమ అమ్మవారికి అభిషేకాలు అర్చకులు నిర్వహించారు. గాయత్రి దేవీగా అమ్మవారు కటాక్షించారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మ వారు గాయత్రీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పూజ సేవకర్తలుగా శివానగర్, శాంతి నగర్ వీధిలోని ఆర్యవైశ్యులు వ్యవహ రించారు. నవగ్రహ హెూమం చేశారు.

దుర్గమ్మ తల్లి ఆలయంలో ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పర్వతయ్య, డైరెక్టర్లు, దాతల నడుమ భక్తులు అష్టోత్తతాలు, లలితా సహస్రనామ పఠనం చేశారు. కుంకుమార్చన నిర్వహించారు. లలితా త్రిపుర సుందరీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

శ్రీనివాసనగర్ (గుడ్డిబావి) వీధిలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు రాజేష్ ఆచార్యులు, మోహన్‌స్వామి వేదమంత్రాల నడుమ పంచామృతాభిషేకం, పుష్ప అలంకరణ, అష్టోత్తర నామావళి పూజ, సామూహిక హెూమాలు నిర్వహించారు. స్వామివారు శ్రీ లక్ష్మి నరసింహ స్వామిగా కటాక్షించారు. అలంకార దాతలుగా జింక కళావతి, జింక రాజేంద్రప్రసాద్, ఉషారాణి, సౌందర్య లక్ష్మి, అరవిందు కుమార్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, రమేష్ కుమార్, జింకా రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో అమ్మవారు అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. తొలుత అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాసులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.